నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 09, జూన్ 2024 పేజీలు - 8

# కోకా-కోలా కంపెనీకి సంపూర్ణ సహకారం

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని మంత్రుల విజ్ఞప్తి

## మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

అమెరికా పర్యటనలో ఉన్న ఐటి పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ రోజు అట్లాంటలోని కోకా-కోలా హెడ్ క్వార్టర్స్‌లో కంపెనీ అంతర్జాతీయ ప్రభుత్వ సంబంధాల విభాగ గ్రూప్ డైరెక్టర్ జోనథన్ రీఫ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోకా-కోలా మేనేజ్‌మెంట్‌ను ఆహ్వానించారు. ఎక్కడ ప్లాంట్ స్థాపించిన అందుకు ప్రభుత్వం తరుపున సంపూర్ణ సహకారం అందేలా చర్యలు తీసుకుంటామని కోకా-కోలా ప్రతినిధులకు మంత్రి శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. భారతదేశంలో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గథామంగా మారిందని, గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్ లో అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని మంత్రుల బృందం జోనథస్‌కు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం పట్ల సానుకూలంగా స్పందించిన జోనథస్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. మంత్రలతో పాటు ఐటి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ పెట్టుబడుల శాఖ స్పెషల్ సెక్రటరీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర బృందం పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షకు పటిష్ట పోలీసు బందోబస్తు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరుపున అన్ని రకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 47 సెంటర్లలో మొత్తం 16899 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. జీరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ముగ్గురు నిందితుల అరెస్ట్ : ఎస్పీ చందనా దీప్తి



**నల్గొండ జిల్లా బ్యూరో**

అమాయక ప్రజల ఆధార్ కార్డులు సేకరించి అడ్రెస్‌లు మారుస్తూ బ్యాంక్ అధికారులను మోసం చేస్తూ లోన్లు పొందుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు. నిందితుల వద్ద నుంచి ఆధార్ కార్డులు (27), నగదు 1,32,600 సెల్‌ఫోన్లు(44) రెండు కార్లు, పాన్ కార్డులు(83), సిమ్ కార్డులు(18), డెబిట్/క్రెడిట్ కార్డ్లు(92), రబ్బరు స్టాంపులు(64), ల్యాప్‌టాప్‌లు(3), కలర్ ప్రింటర్, బోగస్ సంస్థల పత్రాలు (9) స్వాధీన పరచుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. కాశమల్ల నాగరాజు తండ్రి ముత్తయ్య, కాశమల్ల క్రాంతి కుమార్ తండ్రి పాండురంగయ్య, శిలువేరు సతీష్ తండ్రి గురువయ్య గా గుర్తించారు. గత కొంత కాలంగా కట్టంగూర్ మండలం కురుమర్తి గ్రామానికి చెందిన కాశమల్ల క్రాంతి కుమార్ తండ్రి పాండురంగయ్య హైదరాబాద్ యం.బి.ఏ. చదివి తను సాఫ్ట్‌వేర్ కంపనీ స్వయంగా పెట్టుకొని నష్టాలు రాగా అదే కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్న శిలువేరు సతీష్ తండ్రి గురవయ్యలు తక్కువ సమయంలో ఎక్కువ అక్రమ సంపాదన సంపాదించాలి అనే దురుద్దేశంతో తన బాబాయి అయిన నల్లగొండ పట్టణానికి చెందిన కాశమల్ల నాగరాజు తండ్రి ముత్తయ్యకి నీకు తెలిసిన చదువు రాని అమాయకుల నుండి ఆధార్ కార్డు తీసుకొస్తే కొంత డబ్బులు ఇస్తానని చెప్పగా సరేనని ఒప్పుకుని కొంతమంది ఆధార్ కార్డు తీసుకొని ఇచ్చాడు. తరువాత ఆధార్ కార్డ్‌ల సహాయంతో పాన్ కార్డు తీసుకొని ఫోన్ నెంబర్లతో లింక్ చేయడానికి కొత్త సిమ్ తీసుకొని ఆధార్ కార్డులు ఫోటోషాప్‌లో అడ్రస్ మాత్రమే మార్చి మార్ఫింగ్ చేసి వివిధ వివిధ బ్యాంక్‌లలో అకౌంట్ ఓపెన్ చేసి అట్టి బ్యాంక్ పాస్ పుస్తకాలను, చెక్‌బుక్‌లను ఎటిఎం కార్డులను, వీరి వద్దనే పెట్టుకొని వాటి ద్వారా వీరే నగదు బదిలీ చేసి అట్టి వ్యక్తుల బోగస్ కంపెనీలను తప్పుడు పత్రాలను స్కోర్ పెంచుకొని లోన్లు తీసుకుని క్రెడిట్ కార్డులు తీసుకొని బ్యాంక్ కట్టకుండా అట్టి డబ్బులతో జల్సాలు వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎవరికైనా ఎలాంటి తమ వ్యక్తిగత ఆధారాలు మోసపూరితమైన వ్యక్తులకి ఇచ్చి మోసపోవద్దని అన్నారు.

# ఘనంగా కంఠమహేశ్వర ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తంగెళ్ళగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర ఆలయ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాలాధారణ చేసి వేద పండితులచే దేవతా మూర్తులకు జలాభిషేకం, పసుపు, కుంకుమలు, పూలమాలలను దేవత మూర్తులకు సమర్పించి హారతి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో అభిషేకం, గణపతి పూజ, రోహనం, దేవత మండపారదనలు, రుద్ర హెూమం తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో కాటమయ్య సూరమాంభా కళ్యాణం నిర్వహించారు. నేడు గ్రామ దేవతలు ముత్యాలమ్మ, వనం మైసమ్మ, ఎల్లమ్మ, బలిహరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు దేశగాని శ్రీనివాస్, కేశగాని నరసయ్య, బిక్షం, అబ్బగాని కోటయ్య, కానుగు శేఖర్, మామిడి కోటేశ్వరరావు, మామిడి శ్రీనివాస్, కందుల సైదులు, మామిడి కోటేశ్వరరావు, రామయ్య, సైదులు, కోటయ్య, శ్రీనివాస్, వెంకన్న, అంజయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తాం

## టూరిజం మంత్రి జూపల్లి కృష్ణరావు

నాగార్జునాసాగర్ మేజర్ న్యూస్ః ఫోటోః బౌద్ధ టూరిజం సర్క్యూట్లో తెలంగాణ రాష్ట్రంలోని బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. శనివార ం నాడు స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి నాగార్జునాసాగర్‌లోని బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నాగార్జున సాగర్‌లోని బుద్ధవనంను సందర్శించాం అన్నారు. బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునాసాగర్‌లో ప్రసిద్ధి బౌద్ధ క్షేత్రంగా బుద్ధవనాన్ని గొప్పగా నిర్మించారన్నారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారాథ్యంలో బుద్ధదనంను పర్యాటక, అధ్యాత్మిక గమ్యానికి కేంద్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు. ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం యువతపై ఉంది అని పిలుపునిచ్చారు. నాగార్జునా సాగర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఈ



దిశగా నూతన ప్రతిపాదనలు చేపట్టబోతున్నామని తెలిపారు. దానిలో భాగంగా ట్రెక్కింగ్, చిల్డ్రన్స్ ప్లే గేమ్స్‌లతో ఆహ్లాదకరమైన పర్యాటక వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా పరిషత్తు మాజీ వైస్ చైర్మన్‌కర్నాటి లింగారెడ్డి, తదితర నాయకులతో పాటు టూరిజం అధికారులు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

# రామోజీరావు మృతి పట్ల సంతాపం




కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రామోజీరావు మృతి పట్ల పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి, మునిసిపల్ చైర్ ఉమెన్ సామినేని ప్రమీల, ముత్తవరపు పాండురంగారావు, ముత్తినేని సైదేశ్వరరావు, వంగవేటి రామారావు, రావెళ్ల సీతారామయ్య, వెంకట్రావు, రాంబాబు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** ప్రముఖ పత్రికా సంపాదకుడు, ప్రముఖ వ్యాపారి రామోజీరావు



మృతి పట్ల టీటీడీపీ నాయకులు సంతాపం తెలిపారు. టీటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు చాపల శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, సజ్జా రామ్మోహన్‌రావు, ఉన్నం హనుమంతరావు, సహదేవ్, హరినాథ్, ముత్తవరపు కోటేశ్వరరావు, రాంబాబు, పి.వెంగళరావు, రమేష్, కార్తీక్ పాల్గొన్నారు.



**నేరేడుచర్ల :** అక్షర యోధుడు, మేరునగధీరుడు చెరుకూరి రామోజీరావు మరణం సమాజానికి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్ నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో రాజకీయ, పాత్రికేయ, సినీ, టీవీ రంగాల్లో తనదైన ముద్ర వేసిన మహానుభావుడని, సామాజిక ఉద్యమానికి ఊపిరిలూదిన యోధుడని, బుల్లితె ర ద్వారా ప్రపంచ వీక్షణం పేరుతో 13 భాషల్లో వార్తలు అందించిన ఘన చరిత్ర ఆయనదని, పాడుతా తీయగా పేరుతో ప్రేక్షకులపై సుమధుర సంగీత జల్లు కురిపించారని, సామాన్య కుటుంబంలో జన్మించి అసమాన్యుడిగా ఎదిగారిని, ప్రపంచంలోనే అత్యంత అందమైన కళాఖండంగా రామీజీ ఫిలిం సీటీని తీర్చిదిద్దారని, కమ్యునిస్టు పార్టీ అభిమానిగా జీవితాన్ని కొనసాగించారని, సిపిఐ నేత చంద్ర రాజేశ్వరరావు, సిపిఎం నేత పుచ్చలపల్లి సుందరయ్య తనకు అత్యంత ఆరాధ్య నాయకులని తరుచూ చెబుతుండే వారని గుర్తుచేశారు. ఆయన మృతికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ సూర్యాపేట జిల్లా సమితి పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

**భువనగిరి :** ఈనాడు పత్రిక అధినేత, ఈనా డు గ్రూపుల యాజ మాన్యం రామోజీ రావు మరణించ డంతో యాదాద్రిభు వనగిరి జిల్లా తెలం గాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబ ఆద్వర్యంలో ఘనంగా నివాళ్ళులు అర్పించారు. భువనగిరి పట్టణంలోని ప్రిన్సికార్న వద్ద అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలీ ఘటించారు.ఈ సందర్భంగా షానూర్ బాబ మాటలాడుతు అక్షరమే ఆయుధంగా మలచుకుని ,తెలుగు జాతికి వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి అన కొనియాడినారు.ఈనాడు గ్రూపును స్దాపించి లక్షలాది మందికి ఉద్యోగం కల్పించిన మహనుబాహుడు అని అన్నారు.ఈ సందర్బంగా పత్రిక మరియు మీడియా రంగానికి అయన లేని లోటు తీరనిది అని అన్నారు.ఈ కార్యక్రమములో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికోప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.



**యాదగిరిగుట్ట :** రామోజీ గ్రూప్స్ అధినేత రామోజీరావు మృతికి సంతాపంగా



యాదగిరిగుట్టలో అమరవీరుల స్తూపం వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేతో పాటు శ్రద్ధాంజలి ఘటించిన ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, అన్ని పార్టీల నాయకులు, జర్నలిస్టులు యాదగిరిగుట్ట పట్టంణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట మీడియా మిత్రులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఈనాడు అధినేత రామోజీరావు రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రామోజీరావు మరణం తెలుగు దిన పత్రికా మీడియా వ్యాపార రంగాలకు తీరని లోటని అన్నారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావు దక్కుతుందని అక్షర వీరుడు రామోజీరావు ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**నల్గొండ టౌన్ :** చెరుకూరి రామోజీరావు మృతికి సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనాడు యాజమాన్యం ఉప్పెనలు వచ్చిన ప్రాంతాలలో పక్కా గృహాలు మరియు పాఠశాలలు నిర్మించారని చెప్పారు. ముఖ్యంగా మద్యపాన నిషేధ వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. మద్రాస్ నుండి చిత్రసీమ పరిశ్రమను హైదరాబాద్ రావడానికి కృషి, రామోజీ ఫిలిం సిటీ నిర్మాణం చేయడం ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి మందికి ఉపాధి కల్పించారని అన్నారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి కోసం ఈనాడు దినపత్రిక తన పాత్రను పోషించిందని గుర్తు చేశారు. నాటి శాసనసభ్యులు మల్లు స్వరాజ్యం, నర్రా రాఘవరెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం రామోజీ సంస్థలకు మరియు ఈనాడు దినపత్రికకు తీరని లోటని అన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ, రాష్ట్రములో అధికారం వస్తుంది

## ప్రేమిందర్ రెడ్డి, వర్షిత్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టభద్రుల ఎన్నికల్లో తాము ఓడిపోయినప్పటికీ, మరింత పట్టుదలతో, ఉత్సాహంతో, ప్రజల పక్షాన, పట్టబదుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటామని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిజెపి శాసనమండలి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి వెల్లడించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టభద్రుల ఎన్నికల్లో తనకోసం భారతీయ జనతా పార్టీ కోసం బిజెపి, ఏబీవీపీ, పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ సమయంలోనే తనను ఆదరించారని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ ఇంకా పూర్తిగా కన్విన్ చేయలేకపోయామని భావిస్తున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ నుండి నల్లగొండ, ఖమ్మం జిల్లాలో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఏ ఒక్క చట్టసభలలో గెలవలేదన్నారు అయినప్పటికీ పోరాడుతూనే ఉన్నాము అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగొండ బోనగిరి వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో రెండో స్థానంలో నిచ్చామని, మహబూబాబాద్ ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానంలో నిల్చామని, ఈ ప్రాంత ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. శాసనమండలి ఎన్నికల్లో అనేక రకాలుగా ప్రలోభాలకు గురిచేసారన్నారు. డబ్బు అధికారం ఎమ్మెల్యేలు ఎంపీలు ఉండడం




వల్లనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలవడానికి గల కారణాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. టిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారు అన్నారు. అయినప్పటికీ కెసిఆర్ కేటీఆర్ బుద్ధిలో మార్పు రాలేదని విమర్శించారు. పట్టభద్రుడు ఎన్నికల్లో ప్రలాభాలకు గురిచేసి గెలవాలని ప్రయత్నం చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసినట్టు వెల్లడించారు. ఎన్నికల కమిషనర్. ప్రలోభాలను నియంత్రించే వ్యవస్థలు అన్నీ కూడా విచారణ కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ సిద్ధిగా ఎదుర్కొండా చేయాలని అనేక కుట్రలు తున్నారన్నారు.

# చేనేత కార్మికుల పెండింగ్ సమస్యల పై మంత్రికి వినతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : చేనేత కార్మికుల పెండింగ్ పనులైన త్రిఫ్ట్ ఫండ్, నేతన్న భీమా, యారన్ సబ్సిడీ, సహకార సంఘాల బకాయిలు, సహకార సంఘాల్లో పేరుకుపోయిన చేనేత వస్త్ర నిల్వలు వెంటనే కొనుగోలు చేయాలని, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని శనివారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు తుమ్మల నాగేశ్వరరావుని సెక్రటేరియట్లో ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన మంత్రి అట్టి పెండింగ్ వెంటనే పూర్తిచేయాలని శాఖ డైరెక్టర్ అలుగు వర్షినిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తకపు మురళి, అఖిలభారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు రాపోలు జ్ఞానేశ్వర్, కరీంనగర్, మహబూబ్నగర్, నల్గొండ, వరంగల్ జిల్లాల చేనేత సహకార సంఘాల అధ్యక్షులు ఎలగందుల కర్ణాకర్, గడ్డం జయశంకర్, అడిగొప్పుల సత్యనారాయణ వల్ల విటల్, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, సతీష్ కుమార్, అజయ్, తిరుపతి పాల్గొన్నారు.

# యాతం వీరయ్య మృతి బాధాకరం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం, తీదేడు గ్రామానికి చెందిన యాతం వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మర్రు పాండురంగారావు మృతుని కుటుంబ సభ్యులు భార్య రామలింగమ్మను పరామర్శించి వారికి 1000 రూపాయలు, 25 కిలోల బియ్యంలను అందజేసినారు. గ్రామంలో ఎవ్వరు చనిపోయిన కూడా ఈవిదంగా ఆర్థిక సహాయం చేస్తున్న పాండురంగారావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్ యాదవ్, కాయితి శ్రీనివాస్ రెడ్డి, ఉడుత లింగయ్య, దాసరి వెంకటయ్య, మెరిక, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కృషిలో బీర్ల ఐలన్న కృషి అభినందనీయం

## తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః నల్గొండ–వరంగల్ –ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కృషి అభినందనీయమని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ కొనియాడారు. శనివారం నాడు ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేసిన పల్లి బఠాణిల అవమానాల దాడులను తిప్పకొట్టి బిట్స్‌పిలానీ కన్నా ఓయూ, కేయూ, ఇతర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు తక్కువేమి కాదని బలంగా వాదించి ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటి ఓయూ, కేయూ ఇతర విశ్వవిద్యాలయాల నిరుద్యోగ పట్టభద్రులను మల్లన వైపు నడిపించి ఆలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను మల్లన్నకు అండగా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు ఉత్సాహ పరుస్తూ తీన్మార్ మల్లన్న ఘన విజయంలో భాగస్వాములైన బీర్ల ఐలన్న కృషి అభినంద నీయమని వెంకటేష్ గౌడ్ పునరుద్ఘాటించారు. అదేవిధంగా తీన్మార్ మల్లన్న గెలుపులో మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యురాలు, మల్లన్న టీం ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల బాధ్యురాలు బుద్ధ సునీత అక్క కృషి కూడా మరువలేనిదని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారం పట్టణ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన తీన్మార్ మల్లన్న గెలుపుతో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ హాజరై బాణాసంచా కాల్చి కార్యకర్తలతో విజయోత్సవ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు,నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలుపు కాంగ్రెస్ పార్టీపై ప్రజలు చూపిస్తున్న ఆదరణ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, 6 గ్యారంటీల అమలుతో అన్ని స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సీత సుధాకర్, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, కార్మిక సంఘం డైరెక్టర్ నీలమ్మ, నాయకులు వంగూరి పాండు, కుక్క స్వామి, చిన్న బత్తిని యాదగిరి, పోతగల శ్రీను,యువజన కాంగ్రెస్ నాయకులు గునిగంటి వెంకటేష్ గౌడ్, కుక్క కుమార్, కీర్తి సంజీవ, రుద్ర చంద్రప్రకాష్, గడ్డం నవీన్, ఆటిపాముల ధర్మేందర్, పెద్దల సుధాకర్, ఆనంద్, అరుణ్,సామల సుధాకర్ రెడ్డి, ఎజాస్,భోగ గణేష్, భోగ నరసింహ, బింగి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి


శాలిగౌరారం మేజర్ న్యూస్ః నేలమీద తెగిపడిన విద్యుత్ తీగలు రెండు గేదెలకు యమపాశాలయ్యాయి. మేత మేస్తున్న రెండు గేదెలు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాయి. శాలిగౌరారం మార్కెట్ కాలనీకి చెందిన బొడ్డు నాగరాజు రెండు గేదెలు గ్రామ శివారులో మేతకు వెళ్లాయి. ఇటీవల వీచిన భారీ ఈదురు గాలులకు



విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. తెగి పడిన తీగల వద్ద గేదెలు గడ్డి మేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అవి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ దాదాపు 50 వేల వరకు ఉంటుందని బాధితుడు నాగరాజు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే తన రెండు గేదెలు మృతి చెందాయని అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

# కొనసాగుతున్న శ్రీ సాయి సన్నిధి 17వ వార్షికోత్సవాలు

## వైభవంగా గండబేరుండ లక్ష్మీ నరసింహ హోమం పూర్ణాహుతి ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి మంత్రి జూపల్లి కృష్ణారావు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈరోజు శనివారం చింతపల్లి సాయి సన్నిధిలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రి అనంతరం గోశాలను సందర్శించారు. ఉదయము మంటపారాధనలు, పూజలు, హవనములు, తీర్థ ప్రసాదాలు అనంతరము గండబేరుండ లక్ష్మి నరసింహ హోమం నిర్వహించారు. సాయంత్రము వేద బ్రాహ్మణులచే సాయి కృష్ణ గోకులంలో లక్ష్మీ కామధేను హోమం నిర్వహించారు. పూర్ణాహుతి చేశారు. వార్షికోత్సవ సందర్భంగా ప్రతిరోజు సమయానుకూలంగా ఆలయ సంకీర్తన విద్వాంసులు శ్రీ నందనామాచారి, చంటి శేఖర్, గోవిందు గిరి లచే భక్తి సంగీతం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మంచికంటి. ధనుంజయ మాట్లాడుతూ దాతల సహకారంతో సాయి సన్నిధి దినదినం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. సాయి సన్నిధికి సుదూర ప్రాంతాల నుంచి, వివిధ జిల్లాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి మొక్కలు తీర్చుకుంటున్నారని వారికి ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గోశాలలో 360 ఆవులు ఉన్నాయని దీనికి భక్తులు సహకరించాలని ఆయన అన్నారు. ఈ వార్షికోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ పావని దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు కే.వెంకటయ్య, పుల్లారెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్, సుదర్శన్, కృష్ణ, ఆలయ పూజారులు తదితరులు ఉన్నారు.

# అనీష్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రషీద్‌కి ఆర్థిక సహాయం

బి.మాధవి





చింతపల్లి, మేజర్‌న్యూస్ : శనివారం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో అనీష్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఆరోగ్య నిమిత్తం క్యాన్సర్‌తో బాధపడుతున్న రషీద్‌కు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా దేవరకొండ చెందిన మాధవి మాట్లాడుతూ ఇందుకు సహకరించిన దాతలు చిరునవ్వుల ప్రపంచం గ్రూప్ అడ్మిన్ ఉషా నాగేశ్వర రావు, గ్రూప్ సభ్యులకు అలాగే సహకరించిన బంధు మిత్రులకు, బెలిదె రవీందర్ పుట్టిన రోజు సందర్భంగా తన వంతు సహకారం అందించారు. మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ మహత్ కార్యక్రమంలో పాల్గొన్న వారు అనీష్ ఆర్గనైజేషన్ ఫౌండర్ బెలిదె అనీష్ కుమార్, కో ఫౌండర్ బెలిదె రవిందర్ మాధవి, నగేష్, అశోక్, అమర్‌నాథ్, జగదీష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు, మసీద్ అధ్యక్షుడు రషీద్, దస్తగిరి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి కుమార్ జన్మదిన వేడుకలు




భువనగిరి మేజర్‌న్యూస్ఃబీసీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవి కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా భువనగిరి పట్టణంలో నిర్వహించారు.ఈ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,భువనగిరి మున్సిపాల్ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేశ్,మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి రఫీయోద్దీన్ గోర్ ఆద్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా పండ్లు పంపిణీ చేసారు.అనంతరం మాటలాడుతు రాబోయో రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నత పదవులను ఆందుకోవాలని, భగవంతుడు ధీర్ఘాయాస్ ఇవ్వాలని కోరుకున్నారు.నిత్యం భువనగిరి నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటు,ప్రజా సమస్యలను పరిష్కరిస్తు,ప్రజా సేవను అందిస్తున్నారు తంగళ్లపల్లి రవి కుమార్.ఈ కార్యక్రమములో సిరికొండ శివకుమార్, అవిశెట్టి పాండు,మాచర్ల వినయ్ తదితరులు పాల్గోన్నారు.

# దేశరత్న అవార్డుకు ఎంపికైన గుండా మధుసూదన్‌రావు

## అభినందించిన వాసవీ క్లబ్



కోదాడ, మేజర్ న్యూస్ : మాజీ సైనిక అధికారి గుండా మధుసూదన్‌రావు చేస్తున్న దేశసేవకు దేశరత్న అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కల్నల్ సంతోష్ బాబు విగ్రహానికి నివాళులర్పించారు. సైనికాధికారిగా పనిచేసిన పదవీ విరమణ పొందిన గుండా మధుసూదన్‌రావు దేశసేవ చేస్తుండడం పట్ల అభినందనలు తెలిపారు. వాసవీ క్లబ్ నాయకులు జగిని ప్రసాద్, రమేష్, అనంత చక్రవర్తి, భరత్ చంద్ర, సతీష్ కుమార్, యాదా కిరణ్ పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : రాజీమార్గమే రాజమార్గం అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్ అన్నారు. శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సీహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కె మూర్తి, చింతకుంటల రామిరెడ్డి, తాటి మురళి, నాళం రాజన్న, అర్వపల్లి పవన్, ఆవుల మల్లిఖార్జునరావు, మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వరరావు, మేకల వెంకట్రావు, దావీద్, నర్సయ్య, శరత్ పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ రైతు సంఘం నాయకుడు రవన్న జన్మదిన వేడుకలు



భువనగిరి మేజర్‌న్యూస్ః పేదల కోసం పోరాటాలు చేసే నాయకుడు,నిత్యం ఎవరు ఫోను చేసిన నేను ఉన్నాను అంటు పలికే మంచి మనస్సున్న కాంగ్రేస్ ప్రజా నాయకుడు,త్రిబుల్ ఆర్ రైతు సంఘం నాయకుడు రవన్న జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం దగ్గర ఆరె కటిక సంఘం అధ్యక్షులు హీరే కార్ శ్రీను ఆద్వర్యంలో కేక్ కట్ చేసి రవన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండ్లు పంపిణి చేసారు. అనంతరం రేణుక తల్లి ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాటలాడుతు నిండు నూరేళ్లు జీవించాలని,భగవంతుడు రాబోవు రోజులలో కాంగ్రేస్ ప్రభుత్వం ఉన్నత పదవులను అందుకోవాలని కోరుకున్నట్టు తెల్పారు. ఈ కార్యక్రమములో శ్రీకాంత్,బాలయ్య,శేఖర్,శివ,నవీన్,కిషన్,నరేష్,నిరంజన్ పాల్గోన్నారు.

# కిట్స్ కళాశాలలో టాస్క్ శిక్షణ తరగతులు



కోదాడ, మేజర్‌న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ నాగార్జునరావు మాట్లాడారు. శనివారంతో శిక్షణ ముగిసినట్లు పేర్కొన్నారు. బీటెక్ విద్యార్థులకు ప్రోగ్రామింగ్ సి డేటా స్ట్రక్చర్ అంశంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

# తేజ పిల్లల హాస్పిటల్ ప్రారంభం

## డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ కక్కిరేణి ప్రసాద్





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రసాద్ పిల్లల హాస్పిటల్, స్వప్న స్కాన్ సెంటర్‌ను డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేషంట్లకు నాణ్యమైన వైద్య సేవలందించాలని ఆకాంక్షించారు. హాస్పిటల్ డాక్టర్ కక్కిరేణి ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన వైద్యం అందిస్తానని పేర్కొన్నారు. రేడియాలజిస్ట్ డాక్టర్ స్వప్న, వైద్యులు రామారావు, ప్రసాద్, శివ రోజా, జనార్ధన్, కక్కిరేణి కిషోర్, కక్కిరేణి దివ్య, కక్కిరేణి సూర్యనారాయణ, హరి బాబు, లచ్చయ్య, ఆర్.సీతారామయ్య, బి.రాంబాబు, జి.నర్సయ్య పాల్గొన్నారు.

# ఎంపీ చామలను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి జితేందర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని శనివారం తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, వంగాల యాదగిరి రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజులు ఉన్నారు.

# ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహధర్నాను జయప్రదం చేయండి

## – రాజారాం యాదవ్



భువనగిరి మేజర్‌న్యూస్ః ఈనెల 15వ తేదిన హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన మహధర్నాను విజయవంతం చేయాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గోని మాటలాడుతు కాంగ్రేస్ పార్టీ కామారెడ్డిలో ఇచ్చిన మాట ప్రకారం కులగణనను వెంటనే నిర్వహించాలని కోరారు. అసెంబ్లీలో తీర్మాణం చేసి చేతులు దులుపుకోవడం కాంగ్రేస్ ప్రభుత్వంనకు మంచిది కాదని అన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రేస్ పార్టీకి ఎంపి సీట్లు 99 దక్కిన విషయంను మరచిపోవద్దు అని తెల్పారు. బీసీలను దూరం చేసినందుకే దేశంలో కాంగ్రేస్ పార్టీకి అధికారం దూరం అయిన విషయం గమనించగలరని తెల్పారు. కులగణన కోసం కాంగ్రేస్ పార్టీ మెడలు వంచి అయిన చేయించాలని ,అందుకు ఈనెల 15వ తేదిన చేయ తలసెట్టిన మహధర్నాను అందరు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్,అడ్వాకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు లొడంగి గోవర్దన్,టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మేకల కృష్ణ,నరాల రాజు,బత్క ఆశోక్,తదితరులు పాల్గోన్నారు.

# కామ్రేడ్ కొలుపుల మల్లేశం ఆశయాలను కొనసాగిద్దాం

## – బర్ల వెంకటేష్



భువనగిరి మేజర్‌న్యూస్ః కామ్రేడ్ కొలుపుల మల్లేశం 34వ వర్దంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలో మల్లేశం స్మారక స్తూపం వద్ద జెండా ఎగరవేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం హనుమానవాడ శాఖ కార్యదర్శి బర్ల వెంకటేశ్ మాటలాడుతు కొలుపుల మల్లేశం ఆశయ సాధన కొసం ముందుకు సాగాలని కోరారు. పేదరికంలో పుట్టి తనదైన శ్రమైక జీవనంలో ఎదిగి పదిమందికి అంగా నిలిచినారని తెల్పారు. ఎర్రజెండాను హత్తుకున్న వ్యక్తి కొలుపుల మల్లేశం అని తెల్పారు. ఈ కార్యక్రమములో నాయకులు కొలుపుల వివేకానంద, వడ్డే కృష్ణ, ఆరె విజయ్ కుమార్, వంశీ, నరాల నరసింహ, అజయ్ సింగ్ తదితరులు పాల్గోన్నారు.

# బడిబాట కార్యక్రమం




నడిగూడేం, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ బడులను బలోపేతం చేయడంలో తల్లి దండ్రులు సహకారం చేయాలని చాకిరాల ప్రధానోపాధ్యాయులు చిన్నపంగు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని చాకిరాల లో బడి బాటలో భాగంగా ఇంటింటి కి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ల్లో ఇంగ్లీష్ మీడియం లో ఉచిత విద్య తో పాటు రెండు జతల దుస్తులు,పుస్తకాలు,మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు రవిందర్ రెడ్డి, సిఆర్పీ నందిగామ రామరావు తదితరులు ఉన్నారు.


**మునగాలలో...**మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బడిబాటను ఉపాధ్యాయులు చేపట్టారు. బడిబాటబ్యానర్, కర పత్రాలతో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎమ్ రాజు, కలకోవలో హెచ్ఎమ్ వీరబాబు,కొక్కి రేణీలో హెచ్ఎమ్ యాకూబ్ అలీ, కోదండ రామాపురం లో హెచ్ఎమ్ లక్ష్మణా చారి, విజయ రాఘవాపురం లో హెచ్ఎమ్ యాదా శ్రీనివాసరావు,హరిజన వాడ పిఎస్ లో హెచ్ఎమ్ శ్రీకాంత్ రెడ్డి,సిపిఎస్ లో హెచ్ఎమ్ శారద తదితరులు బడి బాట ప్రారంభించారు.

**చండూర్ :** బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు



మండలంలోని బోడంగిపర్తి, తాస్కానిగూడెం, శిర్దపలిల, కోటయ్యగూడెం, పడమటి తాళ్ల ఉడుతలపల్లి, గ్రామాలలో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ బడుల్లోనే అన్ని రకాల సౌకర్యాలతో పాటు ఉచిత పుస్తకాలు దుస్తులు, మధ్యాహ్నభోజనం వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని వారు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం, ఉపాధ్యాయులు మర్రు నరసింహరావు, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఫౌజియా నవీద్, వాసంతి, విజయలక్ష్మి, సుమలత, శశిరేఖ, అలివేలు పాల్గొన్నారు.

# హెూమం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పుణ్య క్షేత్రంలో శని వారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ధర్మ దర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 56,14,368.

# కంతమహేశ్వరుడికి బోనాలు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన సురమాంబ కంతమహేశ్వర స్వామి పండుగను పురస్కరించుకొని, శనివారం సురమాంబ కంతమహేశ్వర స్వామి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ దేవతలకు బోనాల మహెూత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు డప్పుల వాయిద్యాల మధ్య పోతరాజుల నృత్యాలతో గ్రామ పురవీధుల గుండా వచ్చి స్వామివారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కంతమహేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ బైరు వెంకటేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పాలకూర కుమార్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బాలరాజు గౌడ్, నాయకుల లక్ష్మయ్య గౌడ్, రాజయ్య గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, నరసింహ గౌడ్, బైరు శ్రీనివాస్ గౌడ్, గడ్డం ప్రభాకర్ గౌడ్, పాలకుర్ల నవీన్ గౌడ్, ఉపేందర్ గౌడ్, కొయ్యడ రవీందర్, కొయ్యడ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేవీపీఎస్ మహాసభలను విజవంతం చేయండి

## పాలడుగు నాగార్జున




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సామాజిక ఉద్యమాలు, దళితుల సంక్షేమం కొరకు దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నికరమైన పోరాటాలు నిర్వహిస్తున్న కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఈనెల 26, 27 న నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు దొడ్డి కొమరయ్య భవనంలో కెవిపిఎస్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలకు నిలయంగా మారాయని తెలిపారు. బిఏఎస్ స్కీం కింద సీట్ల కేటాయింపు పారదర్శకంగా జరగాలని వసతులు లేని శ్రీ చైతన్య స్కూల్లో అడ్మిషన్లు నిలిపివేయాలని తెలిపారు. ప్రైవేటు బిల్డింగుల్లో హాస్టల్లో నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. మరియు దళిత కాలనీలో సమస్యలను వెలికి తీసి కంటిన్యూగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు దళితులకు రావలసిన సబ్సిడీ ఫండ్స్ విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులకు ఇవ్వాల్సిన నిధులను కూడా విడుదల చేయకపోవడం పాలకులుకున్న చిత్తశుద్ధి ఏమిటో తెలియజేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కొండేటి శ్రీను జిల్లా ఆఫీసు బేరర్స్ బొట్టు శివకుమార్, కోడి రెక్క మల్లన్న, పెరిక విజయ్ కుమార్, బొల్లు రవీందర్, ఉంటే పాక కృష్ణ, కోడి రెక్క రాధిక, పెరికే విజయకుమార్, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, దంతాల నాగార్జున, పెరికే మల్లయ్య, దేవయ్య, అచ్చాలు, పెరికే మల్లయ్య, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కత్ డూప్లికేట్ చీరల ప్రింటింగ్ నివారణకు కృషి

## జిఐ పేటెంట్ రైట్స్ అధికారి సుభజిత్ షా



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి చేనేత ఇక్కత్ డూప్లికేట్ ప్రింటింగ్ నివారణకు కృషి చేస్తామని జిఐ పేటెంట్ రైట్స్ అధికారి సుభజిత్ షా అన్నారు. శనివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో టై అండ్ డై అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతోపాటు ఎన్ఫోర్స్మెంట్ కేసుల అడ్వకేట్ జానకి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భారత లవ్ కుమార్ చేనేత ఇక్కత్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు డూప్లికేట్ ప్రింటింగ్ చీరలతో వ్యవస్థకు జరుగుతున్న నష్టం గురించి ఆయనకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో జిఐ పేటెంట్ కలిగి గుర్తింపు పొందిన చేనేత పరిశ్రమ కు ముఖ్యంగా దేశంలో గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు, రాష్ట్రాలలో పేటెంట్ రైట్స్ ఉన్న చేనేతలకు సంబంధించిన చీరల ప్రింటింగ్ ఉత్పత్తి ఎక్కువ జరుగుతుందని ఆయన అన్నారు. ఇలాంటి ప్రింటింగ్ అరికట్టే విధంగా ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మాట్లాడి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, కుడికాల రామ్ నరసింహ, ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ, కోశాధికారి మంగళపల్లి రమేష్, సహాయ కార్యదర్శిలు గంజి బాలరాజ్ సీత సుధాకర్, వనం దశరథ తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆదరణను ఓర్వలేకే దుష్ప్రచారాలు

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజక వర్గంలో శాసనసభ్యులు మందుల సామేల్ ఆదరణ రోజు రోజుకూ పెరుగుతుండడంతో ఓర్వలేకే ఎమ్మెల్యే మందుల సామేల్ పై అనేక దుష్ప్రచారాలు జరుగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల తో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మన్ననలను పొంది అత్యధిక భారీ మెజారిటీతో గెలవడంతోపాటు ఇటీవల జరిగిన పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల్లో కూడా తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ ఓట్లను సాధించడంతో వారి ఆదరణను ఓర్వలేకే అనేక దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. జాజిరెడ్డి గూడెం, వంగమర్తి నుండి ఇసుక రవాణా చేస్తున్నారనేది అవాస్తవమని, అక్కడ నుండి ఇసుకను ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంటు, ఖమ్మం మున్నేరు వాగు సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను ఇక్కడి నుండి తీసుకు వెళుతుండడం వాస్తవమని, అది తెలియని కొందరు వ్యక్తులు ఎమ్మెల్యే పై వారి ఇష్టం వచ్చిన రీతిలో దుష్ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు. ఇటు నియోజక వర్గంలో అటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానంలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన ఎమ్మెల్యే పై ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం తగదని ఇకనైనా నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలని లేనట్లయితే వారి అభిమానులుగా మేము ఊరుకోబోమని ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు చేస్తున్న వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, గణేష్ యాదవ్, జహంగీర్, మురళి, సాయి, మహేష్ పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లలో ప్రభుత్వ యాజమాన్య టీచర్లకు అన్యాయం చేయకండి

### ప్రభుత్వ టీచర్ల సంఘం ( జి టి ఏ) రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ యాజమాన్యంలో జోన్ 2 లో ఇటీవల ఉద్యోగం విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుల ఖాళీల భర్తీలో 2023 షెడ్యూల్ ను అనుసరిస్తున్న విద్యాశాఖ ,ప్రభుత్వ యాజమాన్యంలో ప్రమోషన్లకు కూడా అదే షెడ్యూల్ ను వర్తింప చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ( జి టి ఏ) రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ విద్యాశాఖను కోరారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... విద్యా శాఖలో 2023 షెడ్యూల్ ప్రకారమే ప్రమోషన్లు, బదిలీలు జరువుతున్నట్లుగా అధికారులు తెలువుతున్నారు. అదే నిజమైతే ఆనాటి ఖాళీల ప్రకారమే ప్రమోషన్స్ ,బదిలీలు జరిగి సీనియారిటి జాబితా కూడా ఆ షెడ్యూల్ ప్రకారమే ఉండాలన్నారు. ఇటీవల జోన్ 2 లో జిల్లా పరిషత్ యాజమాన్యంలో ఈ మధ్యకాలంలో ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుల ఖాళీల భర్తీ లో కూడా ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లను పాత షెడ్యూల్లోనే చూవుతున్నారు. కానీ ప్రభుత్వ యాజమాన్యంలో మాత్రం ఇటీవల పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులను ఈ షెడ్యూల్లో చూపకపోవడం బాధాకరమని అన్నారు. ఈ వ్యత్యాసం పై అధికారులను ప్రశ్నిస్తే.... ప్రభుత్వ యాజమాన్యంలో ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్స్ షెడ్యూల్ అయిపోయిందని సమాధానం ఇస్తున్నారని తెలిపారు. కావున దయచేసి జడ్పీ యాజమాన్య ప్రకారమే ప్రభుత్వ యాజమాన్యంలో ఉద్యోగ విరమణ పొందిన హెడ్మాస్టర్ల ఖాళీలను కూడా 2023 షెడ్యూల్ లోనే ప్రకటించాలని కోరారు. దీని ప్రకారమే ప్రభుత్వ యాజమాన్యంలోని స్కూల్ అసిస్టెంట్లకు జోన్ 1, జోన్ 2 లలో ప్రమోషన్స్ ఇవ్వాలని విద్యాశాఖకు కాసం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించిన ప్రెస్ క్లబ్ పాత్రికేయులు

హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ వద్ద టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేశపాక స్వామి ఆధ్వర్యంలో శనివారం ఈనాడు సంస్థల చైర్మన్ రామోజీరావుకు ప్రెస్ క్లబ్ పాత్రికేయ బృాఎందం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక రంగంలో రామోజీరావు లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఎంతోమంది నిరుద్యోగులను జర్నలిస్టులుగా తీర్చి దిద్దిన ఘనత ఆయనకు దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టి యూడబ్ల్యూజే ప్రతినిధులు బి.సత్యం, కొండా రాంబాబు, డీఎస్.సుభాష్ కృాఎష్ణ, టి.వెంకటేశ్, నవీన్, తేలుకంటి గణేష్, కామారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే నేత లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు 1982 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గవర్నమెంట్ హై స్కూల్ సోమాజిగూడ 1982 ఎస్.ఎస్.సీ బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు శనివారం బషీర్ బాగ్ లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ... 42 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత తాము కలుసుకుని జూన్ 9వ తేదీన బేగంపేట టూరిజం ప్లాజాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉదయం 10.30 నుండి రాత్ర 5 గంటల వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్దాస్ అజ్మీరా, బాషా, కిషన్, రాధా కృాఎష్ణ, గోపాల్, దయానంద్, సత్య నారాయణ గౌడ్, స్వామి నాథం, వినోద్, శకుంతల, రేవతి, స్వప్న, భాగ్య, ముత్యం, పద్మశ్రీ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల బదిలీల్లో సంఘాల నేతల ప్రమేయం లేకుండా చూడాలి

### డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ అండ్ హాస్పిటల్స్ టీచింగ్ డాక్టర్స్ జేఏసీ విజ్ఞప్తి

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్య శాఖలో చేపట్టనున్న వైద్యుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ అండ్ హాస్పిటల్స్ టీచింగ్ డాక్టర్స్ జేఏసీ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల మెడికల్ కాలేజస్ నుండి వైద్యుల బృాఎందం కోటీలోని డిఎంఈ ఎదుట.. బదిలీల్లో వైద్య సంఘాలు నేతల ప్రమేయం లేకుండా పారదర్శకంగా చేపట్టాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జేఏసీ చైర్మన్ డాక్టర్ శేఖర్, ప్రతినిధులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ బాబురావు, డాక్టర్ మనీష్ ,డాక్టర్ కవిత తదితరులు మీడియాతో మాట్లాడారు.. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో తిష్ట వేసిన వైద్యులకు స్థానచలనం కల్పించాలని కోరారు. గత రెండేళ్లకు మించి ఒకే చోట గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు స్థాన చలనం కల్పించాలని తెలిపారు. సాధారణ బదిలీలకు సంబంధించి పటిష్టమైన గైడ్లైన్ రూపొందించిన తర్వాత బదిలీల ప్రక్రియ సజావుగా జరపాలని అన్నారు. త్వరలో జరగనున్న వైద్యుల ప్రమోషన్లను బదిలీల అనంతరం మాత్రమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది వైద్య నేతలు సంఘాల ముసుగులో ఒకే చోట పదేండ్లుగా పని చేస్తున్న వారి పై ప్రభుత్వం దృాఎష్టి పెట్టాలన్నారు. వీరు వైద్య శాఖ మంత్రి, ఇతర అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ వారిని



తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఈ నేతలు గ్రామీణ వైద్యులను ఉస్మానియా ,గాంధీ ఆసుపత్రులకు రాకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బదిలీలను సజావుగా జరపాలని కోరారు. ఇప్పటికే ఈ సమస్యలను ఇన్చార్జి డిఎంఈ డాక్టర్ వాణి ,వైద్య ఆరోగ్య కార్యదర్శిల దృాఎష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కనుక బదిలీలను కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాంబశివారెడ్డి ,డాక్టర్ సూర్యనారాయణ ,డాక్టర్ అజం ,డాక్టర్ జగతి, డాక్టర్ బెంజిమెన్, డాక్టర్ ముసాఖాన్, డాక్టర్ అమరావతి, డాక్టర్ కవిత ,డాక్టర్ హేమలత, డాక్టర్ అరుణ, డాక్టర్ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణపాత్రలో ప్రేక్షకులను అలరించిన సాయిలక్ష్మి చాగంటి



ముషీరాబాద్,మేజర్న్యూస్ :ప్రముఖ హార్మోనియం విద్వాంసుడు, సంగీత గురువు డా.నామా చంద్రబాబు నాయుడు జన్మదినవేడుకలు ఘనంగా జరిగాయి. వికాస్పరిషత్ లోశ్రీకృష్ణరాయబారం పౌరాణిక సంస్థ లో పలు అంశాలను ప్రదర్శించారు.శ్రీకృష్ణపాత్రలో నంది,బళ్లారి రాఘవ అవార్డుల గ్రహీత సాయిలక్ష్మి తన నటనతో ,హావభావాలతో ,రాగాలాపనతో ఆద్యంతం అలరించారు.ఈ నాటకంలో పుచ్చసాంబశివ రెడ్డి, ఏ.రామాంజనేయులు,, రమణ,,మల్లాది రమణ,మనిపాల్రెడ్డి, ,శ్రీనివాసాచార్యులు, రామ్మోహన్రావు, లింగమయ్య, తమ అభినయంతో తమప్రతిభను చాటారు.అనంతరం నామా చంద్రబాబు నాయుడు ను ఆత్మీయుల నడుమ నటీనటులు ఘనగా సత్కరించారు.

## అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన మార్గదర్శి రామోజీ రావు : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, స్వయంకృాఎషితో అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మీడియా మొఘల్ రామోజీ ఫిలిం సిటీ అధినేత ప్రముఖ వ్యాపారవేత్త సినీ నిర్మాత రామోజీరావు మృాఎతి పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఫిలిం సిటీ లోని రామోజీరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన మార్గదర్శి రామోజీ రావు అని అన్నారు.తెలుగు జాతి ఉన్నంతవరకు రామోజీరావు పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని రమేష్ కొనియాడారు.

## అక్షర యోధుడు, తెలుగు వెలుగు రామోజీరావు

### సూర్య, చంద్రులున్నంత కాలం రామోజీరావు చిరస్మరణీయుడు

### సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్



నల్లకుంట, మేజర్ న్యూస్: మాతృాఎ భాష, ప్రజాస్వామ్యం పరిరక్షణకు అలుపె రుగని పోరాటం చేసిన అక్షర యోధుడు, తెలుగు వెలుగు రామోజీరావు అని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ కీర్తించారు.రామోజీరావు మృాఎతి మీడియా రంగానికి తీరని లోటని నర్సింగ్ రావు పటేల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు పత్రిక రంగానికి ఎనలేని సేవలందించి తెలుగు వారి హృాఎదయాలలో చెరగని ముద్ర వేసుకున్న రామోజీరావు చిరస్మర ణీయుడని నర్సింగ్ రావు పటేల్ కొనియాడారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరా లని భగవంతుడిని ప్రార్థించారు. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూ తిని తెలియజే శారు.సూర్య, చంద్రులున్నంత కాలం ఆయన ఆశయాలు కొనసా గుతునే ఉంటాయని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ ఆకాంక్షిం చారు.

## 'శివనిందిని'కి అభినందన



ఇంటర్నేషినల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్,నేషనల్ కాన్ఫరెన్స్ సికింద్రాబాద్ వైఎంసీఏలో ఘనంగా జరిగింది.రిటైర్డ్ జస్టిస్ బి.చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఫెడరేషన్ చైర్మెన్ కొంగర్ అనిల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.న్యాయశాస్త్రవిద్యార్థిని ,యువ లాయర్ బొడ్డు శివనందిని ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు,. జస్టిస్ చంద్రకుమార్ యువలాయర్ శివనందిని ని అభినందించారు.మానవ హక్కులపై అతిథులు చేసిన ప్రసంగాలు స్ఫూర్తివంతంగా సాగాయి. **-ముషీరాబాద్,మేజర్న్యూస్**




కాప్రా,మేజర్ న్యూస్..అనారోగ్యంతో బాధపడుతూ మృాఎతి చెందిన ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు పార్థివ దేహానికి శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## శ్రీ కలియుగ హరిహర క్షేత్ర వార్షికోత్సవాలకు

# ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రిక అందజేత





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వింజమూరు గ్రామ శివారులో ఏర్పాటైన శ్రీ కలియుగ హరిహర క్షేత్ర బ్రహ్మోత్సవాలకు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌ని ఆహ్వానించినట్లు శ్రీ కలియుగ హరిహర క్షేత్ర వ్యవస్థాపకులు కే.శ్రీనివాస్ రావు తెలిపారు. ఈనెల బ్రహ్మోత్సవాలు 15, 16, 17వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలకు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపెల్లి నరసింహ, చింతపల్లి ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులను, వివిధ పార్టీల నాయకులను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. శనివారం వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు చేశారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిస్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృాఎష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు.

సూర్య



# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



పాలకవీడు, మేజర్‌న్యూస్ ః పాలకవీడు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వము స్థానిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ భూక్యాగోపాల్ నాయక్ వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌లను అందజేశారు. మొత్తం వచ్చిన పాఠ్యపుస్తకాలు 3674, నోట్‌బుక్స్ 4397 వచ్చినట్లు మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాంరెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, గోపా నాగార్జున, సంధ్యారాణి, సీఆర్పిలు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

***గరిడేపల్లి ః*** గరిడేపల్లి మండల వనరుల కేంద్రంలో ఈ విద్యాసంవత్సరానికి





సంబంధించిన ఉచిత పాఠ్యపుస్తకములు మొత్తం (11850) నోటు పుస్తకములను మొత్తం (16500) ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గడ్డిపల్లి ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు చిన్నప్పసారు సీనియర్ ఉపాధ్యాయుడు టి.రవీందర్‌రెడ్డి, జే.సాయిలు, జే.జానకి రాములు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో బడిబాట కేత వారిగూడెం గ్రామంలో ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఆర్పిలు రామకృష్ణ, అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, రాములు, ఉమా, మెసెంజర్ కోటయ్య పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ మేజర్ న్యూస్ః చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల నర్సింహ్మా తండ్రి పగిళ్ల బక్కయ దశదిరకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు రాజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్‌చందంపేట మండల అధ్యక్షులు సాయి రాథోడ్, స్థానిక ఎంపిటిసి మంజుల మోతిలాల్ నాయక్, మానవత్ తండా మాజీ సర్పంచ్ లోకేష్ నాయక్, మాజీ ఎంపిటిసి కుమార్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య నాయక్, థర్మా నాయక్, రవీందర్‌రెడ్డి, పానుగంటి శ్రీకాంత్, రమేష్ నాయక్, శుభాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ మేజర్‌న్యూస్ ః దేవరకొండ పట్టణంలోని శ్రీ సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన కొత్త మౌనిక-ఆంజనేయులు కుమారుడు జశ్వంత్ జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము ఎంపిపి బిక్కు నాయక్, జెడ్పిటిసి బాలు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, చందంపేట మండల అధ్యక్షులు బద్య నాయక్, బొజ్జ నాయక్, యాదయ్య, సుభాష్ నాయక్, సాగర్ పాల్గొన్నారు.

# సేవాదళ్ ఆద్వర్యంలో స్వీట్స్ పంపిణీ

**– పిట్టల బాలరాజు**



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తీన్మార్ మల్లన్న పట్టబద్రుల ఎన్నికలలో విజయం సాధించినందుకు భువనగిరి పట్టణంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ఆద్వర్యంలో స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పిట్టల బాలరాజు మాటలాడుతు నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నను గెలిపించిన పట్టబద్రులకు పేరు పేరున ధన్యవాదంలు తెల్పారు.ముఖ్యంగా భువనగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మరియు రాష్ట్ర సేవాదళ్ అద్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు సేవాదళ్ నాయకులు,కార్యకర్తలు కష్టపడి పని చేసాము అని తెల్పారు. మల్లన్నను బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక రకాలుగా చిత్ర హింసలకు గురి చేసిన, మొక్కవోని ధీక్షతో ప్రజల కోసం ముందుండి పోరాడిన వ్యక్తి అని తెల్పారు. అనంతరం భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంధాలయంలో స్వీట్లు పంపిణి చేసి మల్లన్న గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెల్పారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎండి రఫీయోద్దీన్ ,సామల రవిందర్, రమేష్, శివకుమార్ తదితరులు పాల్గోన్నారు.

# రామోజీరావు మృతి పట్ల సంతాపం

కోదాడ, మేజర్‌న్యూస్ : పత్రికా సంపాదకుడు, ప్రముఖ వ్యాపారవేత్త రామోజీరావు మృతి పట్ల ఐజేయూ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోలా నాగేశ్వరరావు, బంటు కృష్ణ, గింజల అప్పిరెడ్డి, బాదె రాము, విక్రంరావు, జయవరపు నరేందర్, ఎం శ్రీనివాస్, వి శ్రీనివాస్, సతీష్, హరినాథ్, ఆవుల మల్లికార్జున్, ఎల్ దశరథరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, జె వీరభద్రం, కె రాంబాబు, పి వాసు, సీహెచ్ దామోదర్, డి సతీష్, లావుడియా రమేష్, సీహెచ్ అజయ్, షంషుద్దీన్, సీహెచ్ మురళి, పి శ్రీనివాస్, జి రాము, సీహెచ్ నాగరాజు, గాంధీ, వెంకన్న, వాసు సంతాపం తెలిపారు.

# సాగర్ బుద్ధవనంను సందర్శించిన టూరిజం మంత్రి



నాగార్జునాసాగర్, మేజర్‌న్యూస్ ః అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునా సాగర్‌ను శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. దీనిలో భాగంగా శనివారం నాగార్జునా



సాగర్ హిల్‌కాలనీలోని విజయ్ విహార్ అతిధి గృహానికి చేరుకున్న వీరికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ జిఎం ఉపేందర్ రెడ్డి, హోటల్స్ జిఎం నాదన్, జిల్లా పర్యాటక అధికారి శివాజీ స్వాగతం పలికారు. అనంతరం వీరు బుద్ధ వనాఇన్న స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఓఎస్డీ సూదన్‌రెడ్డి, బౌద్ధ విశ్లేషకుడు ఈమని శివనాగిరెడ్డి పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బుద్ధవనంలోని బుద్వ చరిత వనములో బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. ఆ తర్వాత మహాస్తూపం, స్తూపవనం, జాతక వనం, ధ్యానవనంలను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జెడ్పి మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, పర్యాటక అభివృద్ధి సంస్థ జీఎం ఉపేందర్ రెడ్డి, హోటల్స్ జిఎం నాదన్, నల్లగొండ జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజి, విజయ విహార్ మేనేజర్ కిరణ్, లాంచ్ యూనిట్ మేనేజర్ హరి, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, సీఐ బీసన్న, ఎస్ సంపత్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన గోలి పింగల్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు శనివారం హైదరాబాద్‌లోని మల్లన్న కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్,ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్, ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహ రెడ్డి,నాయకులు అమృతం శివకుమార్, రామకృష్ణ, పల్లా భాస్కర్ రెడ్డి,కాసుల అజయ్ గౌడ్ పాల్గొన్నారు.